
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
3
నాగర్‌కర్నూల్
జిల్లా వార్తలు
బుధవారం 14 ఫిబ్రవరి 2024
ఉష్ణోగ్రతలు గరిష్ఠం: 32.0 కనిష్ఠం: 18.0



కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు

» రూ.13.5 లక్షల ఆదాయం

చిన్నచింతకుంట, ఫిబ్రవరి 13 : మహబూబ్‌నగర్ జిల్లా చిన్నచింతకుంట మండలం అమ్మాపురం గ్రామ సమీపంలోని కురుమూర్తి వేంకటేశ్వర స్వామి హుండీని మంగళవారం లెక్కించారు. స్వామికి రూ.13 లక్షలా 5,790 ఆదాయం సమకూరింది. ఈ హుండీ లెక్కింపులో ఈవో మదనేశ్వర్‌రెడ్డి, దేవాదాయ, ధర్మాదాయ పర్యవేక్షకులు మదన్‌కుమార్, దొరోళ్ల వెంకటేశ్వర్‌రెడ్డి, సేవా సమితి భక్తులు పాల్గొన్నారు.



మహబూబ్‌నగర్‌లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ధర్నా చేస్తున్న రైతులతో మాట్లాడుతున్న అధికారులు



మహబూబ్‌నగర్‌లోని అంబేడ్కర్ చౌరస్తాలో రాస్తారోకో చేస్తున్న రైతులు

మద్దతు ధర కోసం
ఆగ్రహించిన అన్నదాత

» మహబూబ్‌నగర్ మార్కెట్‌లో ఉద్రిక్తత » వేరుశనగ బస్తాల దహనం, రాస్తారోకో

పాలమూరు, ఫిబ్రవరి 13 : ఆరుగాలం కష్టపడి పండించిన వేరుశనగకు గిట్టుబాటు ధర, కనీసం ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రూ. 6377 ఇవ్వకపోవటంతో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో మంగళవారం రైతులు ఆగ్రహించారు. మధ్యాహ్నం రైతులు తీసుకువచ్చిన వేరుశనగకు వ్యాపారులు గరిష్ఠ ధర క్వింటాలుకు రూ. 6909, కనిష్ఠ ధర రూ. 4005గా నిర్ణయించటంతో తమకు ఈ ధర గిట్టుబాటు కాదని ఆందోళనకు దిగారు. మార్కెట్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. చైర్మన్ చాంబర్ అద్దాలు ధ్వంసం చేశారు. ఫర్నీచర్‌ను ఎత్తివేశారు. కష్టపడి పండించిన పంటకు ధర రాకపోతే పెట్టుబడి తెచ్చిన వారికి ఏమి చెల్లించాలని, కుటుంబానికి ఏమి తీసుకుపోవాలనేది అర్థంకాక అక్కడి నుంచి బోయపల్లి చౌరస్తాలోని వచ్చి రెండు వేరుశనగ బస్తాలను తగులబెట్టారు. అక్కడి నుంచి ఆర్టీసీ



మహబూబ్‌నగర్‌లోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతులు ధ్వంసం చేసిన ఫర్నిచర్

బస్టాండు దగ్గర గల అంబేడ్కర్ చౌరస్తాకు చేరుకొని రాస్తారోకో చేపట్టారు. 15 రోజుల క్రితం రూ. 7500 పలికిన ధర అంతలోనే తగ్గించడం సరికాదని రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. రైతుల ఆందోళనతో పరిస్థితి ఉద్రిక్తతకు దారి తీయటంతో పెద్ద సంఖ్యలో పోలీసులు, అధికారులు, ఉప తహసీల్దార్‌లు అక్కడికి చేరుకొని న్యాయం చేస్తామని రైతులను మార్కెట్ యార్డుకు తీసుకువెళ్లారు. అక్కడ వ్యాపారులతో పలుమార్లు చర్చలు చేశారు. కనీసం రూ. 500 నుంచి రూ. 1000 వరకు మద్దతు ధర పెంచాలని రైతులు డిమాండ్ చేశారు. వ్యాపారులు మాత్రం రూ. 30 నుంచి రూ. 50 వరకు మాత్రమే పెంచుతామని చెప్పటంతో చర్చలు ఫలించలేదు. రాత్రి పొద్దుపోయేవరకు కూడా జిల్లా మార్కెటింగ్ అధికారులు రైతులతో మాట్లాడుతూనే ఉన్నారు. దాదాపు మూడు గంటలపాటు ఆందోళన చేయటంతో కొనుగోళ్లు నిలిచిపోయాయి. సోమవారం కొనుగోలు చేసిన వేరుశనగ కూడా ఎత్తనివ్వకుండా రైతులు అడ్డుకున్నారు. మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు ఆందోళన కొనసాగుతూనే ఉన్నది. ఇదిలా ఉండగా ఇతర ప్రాంతాల నుంచి వ్యాపారులు వచ్చి ధాన్యాన్ని కొంటే మంచి ధర వస్తుంది. కానీ, ఇక్కడ ఉన్న వ్యాపారులు సిండికేట్‌గా మారి ధరలు తగ్గించడంతో తమకు మద్దతు ధర రావటం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.

ఆందోళన విరమణ

మార్కెట్ యార్డులో వేరుశనగ మద్దతు ధర కోసం చేస్తున్న ఆందోళన మంగళవారం రాత్రి జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి బాలమణి, డిప్యూటీ ఎమ్మార్వో దేవేందర్, వ్యాపారులు, రైతుల మధ్య జరిగిన చర్చలతో ముగిసింది. మధ్యాహ్నం నుంచి ఆందోళన చేసిన రైతులతో సుమారు ఐదు గంటల పాటు జరిగిన చర్చల మేరకు క్వింటాలుకు రూ. 6 వేల దిగువన ఉన్న ధరకు అధనంగా రూ. 100 చెల్లించేందుకు, ఈ రాత్రికి మార్కెట్‌లో ఉన్న రైతులకు వసతి ఏర్పాటు చేసేందుకు ఒప్పందం కుదిరింది.

20 నుంచి విజయ సంకల్ప యాత్ర

» కృష్ణ మండలంలో ప్రారంభం
» ఈ నెల 21న మహబూబ్‌నగర్‌కు రాక
» బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

మహబూబ్‌నగర్(క్లాక్‌టవర్)/జడ్చర్ల, ఫిబ్రవరి 13: బీజేపీ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్‌లోని మక్తల్ నియోజకవర్గం కృష్ణానది పరివాహక ప్రాంతం నుంచి ఈ నెల 20న విజయ సంకల్ప యాత్రను ప్రారంభించనున్నట్లు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ తెలిపారు. ఈ యాత్ర మార్చి ఒకటిన నల్గొండ జిల్లాలో ముగుస్తుందన్నారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐదు విజయ సంకల్ప యాత్రలను ప్రారంభిస్తుండగా అందులో ఇదొకటన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. యాత్ర ఈ నెల 21న మహబూబ్‌నగర్ వస్తుందన్నారు. రోజూ రెండు అసెంబ్లీ నియోజకవర్గాల చొప్పున యాత్ర కొనసాగుతుందన్నారు. యాత్రలో భాగంగా రోడ్ షోలు నిర్వహించడంతో పాటు, ప్రజలు, సంఘాల నాయకులతో మమేకమవుతామన్నారు. ముచ్చటగా మూడోసారి నరేంద్రమోదీ ప్రధాన మంత్రి కావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై మాట్లాడుతూ బడ్జెట్ చూస్తే హామీలు 30 శాతం కూడా నెరవేరవని చెప్పారు. ప్రేమ్ నగర్‌కు చెందిన పలువురు డీకే అరుణ సమక్షంలో బీజేపీలో చేరారు. సమావేశంలో పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఏపీ జితేందర్ రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి చింతల రామచంద్రారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శ్రుతి, పగడాకుల శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు పద్మజారెడ్డి, నాగురావు నామాజీ, ఏపీ మిథున్ రెడ్డి, శ్రీవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీకే అరుణ

బీజేపీకి 370 సీట్లు : జితేందర్‌రెడ్డి

దేశవ్యాప్తంగా బిఫోర్ మోదీ అండ్ ఆఫ్టర్ మోదీ అనే నినాదం నడుస్తోందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ 370కి పైగా సీట్లు సాధిస్తుందని మాజీ ఎంపీ జితేందర్‌రెడ్డి అన్నారు. జడ్చర్లలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలను ప్రత్యక్షంగా కలిసి, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించేందుకు పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలో ఈ నెల 20 నుంచి బస్సు యాత్రను ప్రారంభించనున్నట్లు చెప్పారు. కృష్ణ మండలంలో ప్రారంభమయ్యే ఈ యాత్రకు కృష్ణమ్మ యాత్రగా నామకరణం చేశారన్నారు. యాత్రలో జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొంటారన్నారు. యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు సీతారాంజావర్, సాహితిరెడ్డి, ముచ్చర్ల కృష్ణయ్య, సామల నాగరాజు, సామల నర్సిములు, రమేశ్‌జీ, ప్రతాప్‌రెడ్డి, రాపోతుల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి

మదనాపురం, ఫిబ్రవరి 13: చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని కొత్తపల్లిలో చోటు మంగళవారం చేసుకున్నది. ఎస్ఐ శేఖర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఆత్మకూర్ పట్టణానికి చెందిన నాగరాజు(35) చేపలు పట్టడానికి మంగళవారం ఉదయం మదనాపురం మండలంలోని కొత్తపల్లి బ్రిడ్జి దగ్గరకు వెళ్లాడు. వాగులో చేపల కోసం వల వేస్తున్న క్రమంలో వల అతడి కాళ్లకు చుట్టుకొని నీటిలో మునిగిపోయాడు. గమనించిన జాలర్లు వెంటనే అతన్ని బయటకు తీశారు. అప్పటికే అతను మృతి చెందాడు. నాగరాజుకు భార్య, ముగ్గురు కూతుర్లు ఉన్నారు. బాధితుడి తల్లి అలివేలమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అమ్మవారి సన్నిధిలో నారా బ్రాహ్మణి

అలంపూర్ చౌరస్తా, ఫిబ్రవరి 13 : జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లో జరుగుతున్న జోగుళాంబ అమ్మవారి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కోడలు నారా బ్రాహ్మణి పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాలలో నాల్గవ రోజైన మంగళవారం ఆమె తన స్నేహితురాలితో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ చిన్నకృష్ణయ్య, ఈవో పురేందర్‌కుమార్, ప్రధాన అర్చకుడు ఆనంద్ శర్మలు సాదరస్వాగతం పలికారు. ఆమె మొదట స్వామివారి సన్నిధిలో పూజలు చేశారు. అనంతరం అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చన చేశారు. ఆ తర్వాత ఆమెను ఆలయ కార్యాలయానికి ఆహ్వానించిన అధికారులు జోగుళాంబ బాలబ్రహ్మేశ్వరస్వామివార్ల జ్ఞాపికను అందజేశారు. బ్రాహ్మణిని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆంజనేయులు సన్మానించారు.

నేడే అమ్మవారి నిజరూప దర్శనం

బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన బుధవారం అలంపూర్ జోగుళాంబ అమ్మవారు భక్తులకు నిజరూప దర్శనం ఇవ్వనున్నారు. ఇందుకోసం ఆలయా పరిసరాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అమ్మవారికి, స్వామి వారికి కల్యాణం చేయనున్నారు.



అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చన చేస్తున్న బ్రాహ్మణి

పాఠశాల పైకప్పు పెచ్చులు ఊడిపడి విద్యార్థినికి గాయాలు

అచ్చంపేట టౌన్, ఫిబ్రవరి 13: పాఠశాల పైకప్పు పెచ్చులు ఊడిపడి బీఈడీ విద్యార్థికి గాయాలైన సంఘటన నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని ఏయూపీఎస్ పాఠశాలలో మంగళవారం చోటుచేసుకుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్రం తెలిపిన వివరాల ప్రకారం.. బల్మూరు మండలం కొండనాగుల గ్రామానికి చెందిన మంజుల పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో బీఈడీ చదువుతోంది. ట్రైనింగ్‌లో భాగంగా ఏయూపీఎస్ పాఠశాలలో విద్యార్థులకు క్లాసులు చెబుతోంది. క్లాసు ముగిసిన అనంతరం ఖాళీగా ఉన్న రూంలో తోటి ట్రైనింగ్ విద్యార్థులతో కలిసి కూర్చున్నది. ప్రమాదవశాత్తు స్లాబ్ పెచ్చులు కూలి, మంజుల తలపై పడటంతో దెబ్బతగిలింది. ఆమెను ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. డాక్టర్లు రెండు కుట్లు వేశారు. అనంతరం స్కానింగ్ కోసం నాగర్‌కర్నూల్ జిల్లా ఆస్పత్రికి తీసుకెళ్లారు. మిగతా విద్యార్థులకు ఎలాంటి ప్రమాదం జరగలేదు.



గాయపడ్డ విద్యార్థిని మంజుల

ఉద్యోగ అవకాశములు
మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాలో ఆంధ్రజ్యోతి దిన పత్రికకు సేల్స్ ప్రమోటర్స్ కావలెను
మీరు చేయవలసిందల్లా ఆంధ్రజ్యోతి దిన పత్రికకు చందాదారులను చేర్పించడమే.
సేల్స్ రంగంలో అనుభవజ్ఞులైన వారితో మీకు శిక్షణ ఇప్పిస్తాం
నెలసరి వేతనం: రూ.14,500/- ఆ పైన
అర్హతలు
1. వయస్సు: 19-25 సంవత్సరాల యువతీ, యువకులకు
2. విద్యార్హత: 10th ఆపైన...
పైన తెలియజేసిన నిబంధనల ప్రకారం పనిచేసేందుకు మీకు ఉత్సాహం ఉంటే ఈ దిగువ తెలియజేసిన అడ్రస్ కు ఇంటర్వ్యూకు హాజరుకాగలరు.
ఆంధ్రజ్యోతి కార్యాలయం
ఆంధ్రజ్యోతి ప్రాంతీయ కార్యాలయం: బస్టాండ్ వెనకాల, నాగర్‌కర్నూల్. సెల్: 8374394441
అసిస్టెంట్ సర్క్యులేషన్ మేనేజర్ : సెల్: 9985411170
INTERVIEW DATE : 16-02-2024
TIME: 10.00 A.M. TO 1.00 P.M.

Heartiest Congratulations to our VAGDEVI Champions
ఇప్పుడైన ఎప్పుడైన ర్యాంకులు మావే, విజయాలు మావే
IIT - JEE MAIN 2024
99.13 Percentile
S.KAVYA ANVITHA 240310248193
IIT - JEE MAIN 2024
95.92 Percentile
V.KEERTHANA 240310166584
The Formula of Success ONCE Again Fullfilled at VAGDEVI
Springing up victorious in IIT - JEE Main 2024
VAGDEVI Junior College
IIT-NEET ACADEMY
New town, Mahabubnagar.
9133005544, 9133005511
Correspondent Vijetha Venkat Reddy

JEE Main- 2024 ఫలితాలలో "ప్రతిభ" జాతీయ స్థాయిలో 100 పర్సంటైల్ కు చేరువలో
PERCENTILE 99.83 A. KARTHIK SAGAR
A. GANESH 98.63
B.ANIRUDH GOUD 98.22
96.20 V.Sai Eshwar | 95.05 M.Umesh Chandra | 94.78 K. Mounika | 94.65 R.Sai Prabhas | 94.47 M.Srivalli
93.97 T.Naga Saichetan | 93.34 G.Aishwarya | 93.04 M. Namitha | 92.97 A.Anil Naik | 92.92 G.Pamika | 92.39 G. Srikanth | 92.21 R.Navya Sri
JEE-Advanced (IIT) కు అర్హత సాధించిన విద్యార్థుల సంఖ్య 215
90 పర్సంటైల్, ఆపైన సాధించిన విద్యార్థుల సంఖ్య 32
Subject wise Percentile: Mathematics 99.82, Physics 99.69, Chemistry 98.86
ఇంతటి ఘనవిజయం సాధించడానికి తోడ్పడిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపకబృందానికి ప్రత్యేక అభినందనలు.
శ్రీ సాయి విద్యా సంస్థలు
ప్రతిభ జూనియర్ కళాశాలలు IIT & MEDICAL ACADEMY మహబూబ్‌నగర్.
More details Contact : 9949896160, 9985095857, 9346232166, 9948668669.

జెఈఈ మెయిన్ - 2024 సెషన్ 1 ఫలితాలలో
రికార్డుల మోతమోగించిన రిషి
JEE MAIN-2024
PERCENTILE 98.67 Y VINAY REDDY AP.NO. 240310368976
PERCENTILE 97.54 VAMSHI CHANDRA K AP.NO. 240310057530
PERCENTILE 96.68 KOUSHIK YADAV AP.NO. 240310222007
PERCENTILE 99.60 SAKETH SINGH, AP.NO. 240310265681
PERCENTILE 96.25 CHANDANA G AP.NO. 24031019350
PERCENTILE 95.72 SAI AKSHAYA M AP.NO. 240310172531
PERCENTILE 96.23 Mohammed Hussain AP.No:240310261071
JEE MAIN - 2024లో టాప్ ర్యాంక్స్ సాధించిన రిషి కళాశాల విదార్థులను అభినందిస్తున్న డి.ఐ.ఇ.ఓ.డా॥ శ్రీధర్ సుమన్ గారు
95.39 ANANYA K AP.NO. 240310027737
94.96 THRISHAL D AP.NO.240310560685
92.79 AKSHAYA E AP.NO. 240310216285
92.75 SATISH A AP.NO. 240310185124
91.80 MANASA E AP.NO. 240310140287
91.44 SHARATH CHANDRA M AP.NO. 240310324292
91.23 K SRIKAR AP.NO.240310042346
90.99 PURENDER M AP.NO. 240310754098
90.67 G PRASANNA LAXMI AP.NO.240310263124
90.48 K YUVARAJ NAIK AP.NO. 240310054192
14.02.2024 వసంత పంచమి సందర్భంగా అడ్మిషన్లు తీసుకున్న వారికి ఫీజులో 20% రాయితీ ఇవ్వబడును.
MATHS - 99.788 PHYSICS - 99.316 CHEMISTRY - 99.179
ఇంతటి ఘన విజయం సాధించిన మా విద్యార్థిని, విద్యార్థులకు మరియు అధ్యాపక బృందానికి శుభాకాంక్షలు
రిషి జూనియర్ కాలేజి
Thirumala Hills, Mahaboobnagar. Ph: 95052 70834, 9490141963 & 96409 58078
bmm - 9550872103

వైభవంగా లక్ష్మీచెన్నకేశవ స్వామి కల్యాణం

జడ్చర్ల, ఫిబ్రవరి 13 : జడ్చర్ల మండలం గంగాపురం శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి కల్యాణోత్సవాన్ని అర్చకులు ఘనంగా నిర్వహించారు. దేవాలయ ప్రాంగణంలో మంగళవారం రాత్రి స్వామి వారి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామి వారి కల్యాణోత్సవం సందర్భంగా మొదటగా శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామికి, శ్రీదేవి, భూదేవిలకు ఎదురుకోలు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ మూర్తులకు గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. అర్చకుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా కల్యాణపట్టాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓ దీప్తిరెడ్డి, బ్రహ్మోత్స వాల నిర్వహణ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

● మాజీ మంత్రి, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ప్రత్యేక పూజలు : లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నిర్వహించిన స్వామి వారి కల్యాణోత్సవంలో మాజీ మంత్రి, బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకురాలు బాలాత్రిపురసుందరి, పద్మజారెడ్డి, సాహితిరెడ్డిలతో పాటు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జడ్చర్ల : గంగాపురం శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారి కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న అర్చకులు



ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా తీసుకెళ్తున్న భక్తులు

వైభవంగా లక్ష పుష్పార్చన

- పురవీధుల గుండా హన్మత్ వాహన సేవ

బిజినేపల్లి, ఫిబ్రవరి 13 : అలువేలుమంగ సమేత వేంకటేశ్వర స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు దంపతులు సామూహికంగా లక్ష పుష్పార్చనను వైభవంగా నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం పాలెం గ్రామంలోని అలువేలుమంగ సమేత వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం మూడవ రోజు ఆలయ ప్రధాన అర్చకులు కొరవి రామానుజాచార్యుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్ఛారణలతో వేలాదిగా తరలి వచ్చిన భక్తులు లక్ష పుష్పార్చన భక్తిశ్రద్ధలతో కనుల పండవగా చేశారు. లక్ష పుష్పార్చనలో భక్తితో స్వామి అమ్మవార్లకు సమర్పిస్తే సంతానం, వాహనయోగం, గృహయోగం, స్థిరచరాస్తులు సిద్ధిస్తాయని భక్తుల విశ్వాసం. అనంతరం ఉత్సవమూర్తులను హనుమత్ వాహన సేవపై దేవాలయం నుంచి పురవీధుల గుండా మేళతాళాలతో ఊరేగించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో మంగళహారతులు పట్టి స్వాగతం పలికారు. అధిక సంఖ్యలో హాజరైన భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ జున్న శేఖర్ రెడ్డి వారికి తీర్థ ప్రసాదాలతో పాటు ఉచిత అన్నదానం చేపట్టారు. ఈవో సీహెచ్ రంగారావు, స్థలదాత నారాయణ రెడ్డి, కమిటీ సభ్యులు గంధం వెంకటేశ్వర్లు, గాడి సురేందర్, సొప్పరి బాలస్వామి, గోపాలస్వామి, ఆలయ అర్చకులు జయంత్, శుక్లా, దేవాలయ సేవపరులు బాబయ్య, శివకుమార్, జగదీష్, బాలరాజు తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

- మరొకరికి తీవ్ర గాయాలు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 13 : బీడీల వ్యాపారం చేసుకునే వ్యక్తి రోజు మాదిరిగా దుకాణాలకు బీడీలు సరఫరా చేసి జీపులో తిరుగుప్రయాణం కాగా జీపు డ్రైవర్ నిర్లక్ష్యంగా నడిపి స్కూటీని ఢీకొట్టడంతో జీపులో ఉన్న వ్యక్తి కిందపడి తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. రూరల్ పోలీసుల వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా చౌదర్‌గూడెం మండలం పెద్దవెల్కిచర్ల గ్రామానికి చెందిన సయ్యద్ యూసుఫ్(56)కు ముగ్గురు కొడుకులు, ఇద్దరు ఆడపిల్లలున్నారు. ఈయన జిల్లాకేంద్రంలో సోఫి అనే వ్యక్తి దగ్గర బీడీల వ్యాపారం చేస్తూ దుకాణాలకు బీడీలు సరఫరా చేస్తాడు. మంగళవారం సాయంత్రం ఇంటికి వెళ్లేందుకు జీపు ఎక్కాడు. బోయపల్లి దగ్గర జీపు డ్రైవర్ జీపును అతి వేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ మోనప్పగుట్టకు చెందిన గణేష్ అనే వ్యక్తి స్కూటీని ఢీకొట్టడంతో జీపు అదుపుతప్పింది. ఈ క్రమంలో జీపులో ఉన్న సయ్యద్ యూసుఫ్ కిందపడటంతో తలకు గాయమై తీవ్ర రక్తస్రావంతో అక్కడికక్కడే మృతిచెందాడు. తన భర్త మృతికి కారణమైన జీపుడ్రైవర్‌పై చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని మృతుడి భార్య జెబున్నీసా బేగం రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.


A VI ANAND FANTASY
From the Director of
ఈనెల 16న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

సంగీత 70 - ఆర్.సి.పురం
ఈశ్వర్ 70 - అత్తాపూర్
శ్రీలక్ష్మీ/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
శివశక్తి 70 ఎంఎం - కాప్రా
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్
శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి

రేపే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
మల్లికార్జున 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
GLOBAL CINEMAS LLP

ఈనెల 16న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అలియాబాద్
BHAVANI FILMS 9848028739

వాలెంటైన్స్ డే స్పెషల్
నేడే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
8.00,11.15,2.30,6.00,9.30
సుదర్శన్ 35 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 8.00,1.00,2.30,6.30,9.30
సంధ్య 35 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 8.00am
శాంతి 70ఎంఎం - నారాయణగూడ 8.00,2.15,6.00
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 8.00,11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 8.00,11.45,2.45,6.45
మల్లికార్జున 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి 7.30,11.15,2.30
SRIMATHA CREATIONS RELEASE 9396820630

వాలెంటైన్స్ డే శుభాకాంక్షలతో
నేడే బ్రహ్మాండమైన విడుదల



తారకరామ 70ఎంఎం ఎ/సి - కాచిగూడ 11.00am
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 9.30pm
శ్రీలక్ష్మి 70ఎంఎం - కర్మన్‌ఘాట్ 2.30pm
భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 6.30pm
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 6.00,9.15
స్వప్న కాంప్లెక్స్ - కాటేదాన్ 11.15,6.30
మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,6.15

RS PRAVEEN KUMAR BIOPIC
ఈనెల 16న బ్రహ్మాండమైన విడుదల



పివిఆర్ గలేరియా - పంజాగుట్ట
PRAVEEN IPS MOVIE TEAM 9989522999

ఈనెల 16న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్లెక్స్ ఎ/సి - మూసాపేట్
SKML MOTION PICTURES (GANESH BHARI) 9296509333

జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ విద్యార్థుల విజయ దుందుభి



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఫిబ్రవరి 13 : జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాలలో జిల్లా కేంద్రంలోని ప్రతిభ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉమ్మడి జిల్లాలోనే జేఈఈ ఫలితాల్లో విజయ దుందుభి మోగించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 99.83 పర్సంటైల్ సాధించారు. మంగళవారం విడుదలైన ఈ ఫలితాల్లో కళాశాల విద్యార్థులు ఎ.కార్తిక్‌సాగర్ 99.83 పర్సంటైల్, ఎ.గణేష్ 98.63 పర్సంటైల్, బి.అనిరుధ్ గౌడ్ 98.22 పర్సంటైల్, వి.సాయిఈశ్వర్ 96.20 పర్సంటైల్, ఉమేష్‌చంద్ర 95.05 పర్సంటైల్, కె.మోనిక 94.78 పర్సంటైల్, ఆర్.సాయిప్రభాస్ 94.65 పర్సంటైల్, ఎం.శ్రీవల్లి 94.47 పర్సంటైల్, నాగచేతన్ 93.97 పర్సంటైల్, ఐశ్వర్య 93.34 పర్సంటైల్, ఎం.నమిత 93.04 పర్సంటైల్, కె.అనిల్ నాయక్ 92.97 ,జి.వర్షిక 92.92 పర్సంటైల్, జి.శ్రీకాంత్ 92.39 పర్సంటైల్, ఆర్.నవ్యశ్రీ 92.21 పర్సంటైల్ సాధించి ఉమ్మడి జిల్లాలో సత్తాచాటారు. వీరితో పాటు 90 పర్సంటైల్ ఆపైన 32 మంది, 80 నుంచి 90 మధ్య పర్సంటైల్ 45 మంది, మొత్తం 215 మంది విద్యార్థులు జిల్లా చరిత్రలోనే మొదటి సారిగా జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అర్హత సాధించి సత్తాచాటారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడారు. ఇంటర్మీడియట్ చదువుతో పాటు జేఈఈ పరీక్షలో జాతీయ స్థాయిలో రాణించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు జాతీయ స్థాయి అడ్వాన్స్‌డ్ పరీక్షలో కూడా మంచి పర్సంటైల్ సాధించి పాలమూరు జిల్లాకు మంచి పేరు తెవాలని ఆకాంక్షించారు. ఉమ్మడి జిల్లాలో ఇలాంటి అత్యుత్తమ ఫలితాలు ఎవరూ సాధించలేదన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రతిభ కళాశాల డైరెక్టర్ కె.మంజులాదేవి, వి.లక్ష్మారెడ్డి, కె.విష్ణువర్ధన్‌రెడ్డి, కె.జనార్ధన్‌రెడ్డి, జి.వెంకటేశ్వర్ రెడ్డి, ప్రిన్సిపాల్, అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

జేఈఈలో రిషి విద్యార్థుల దూకుడు



విద్యార్థులను అభినందిస్తున్న డీఐఈవో డాక్టర్ శ్రీధర్



సాకేత్‌సింగ్



వై.వినయ్‌రెడ్డి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఫిబ్రవరి 13 : జేఈఈ 2024 మెయిన్స్ ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని రిషి ఐఐటీ, నీట్ అకాడమీ, రిషి జూనియర్ కళాశాల విద్యార్థులు దూకుడు ప్రదర్శించారు. మంగళవారం విడుదలైన జేఈఈ పరీక్షలో మంచి ప్రతిభ కనబర్చారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఎవరికీ అందనంత ఎత్తులో విద్యార్థులు నిలిచారు. ఈ ఫలితాలలో జి.సాకేత్‌సింగ్ 99.60 పర్సంటైల్, వై.వినయ్‌రెడ్డి 98.67 పర్సంటైల్, కె.వంశీచంద్ర 97.54 పర్సంటైల్ సాధించారు. వీరితో పాటు 16 మంది విద్యార్థులు అత్యుత్తమ పర్సంటైల్ సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను డీఐఈవో డాక్టర్ శ్రీధర్, కళాశాల కరస్పాండెంట్ చంద్రకళావెంకటయ్య, ముఖ్యసలహాదారు వెంకటయ్య, డీన్ భూపాల్‌రెడ్డిలు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు జాతీయస్థాయిలో పర్సంటైల్ సాధించడం సంతోషంగా ఉందన్నారు. అడ్వాన్స్‌డ్ పరీక్షలలో కూడా జాతీయ ర్యాంకులు సాధించాలన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో వాగ్దేవి విద్యార్థుల ప్రభంజనం



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్‌రెడ్డి

మహబూబ్‌నగర్ విద్యావిభాగం, ఫిబ్రవరి 13 : జేఈఈ మెయిన్స్ పరీక్ష ఫలితాలలో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. మంగళవారం విడుదలైన ఈ ఫలితాలలో కళాశాల విద్యార్థులు అన్విత 99.13 పర్సంటైల్, కీర్తన 95.92 పర్సంటైల్ సాధించారు. వీరితో పాటు ఐశ్వర్య కస్తూరి, సాయిభరత్, రాధిక, అన్వితలు మంచి పర్సంటైల్ సాధించి సత్తాచాటారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ విజేతవెంకట్‌రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంటర్మీడియట్ చదువుతో పాటు జేఈఈ పరీక్షలో జాతీయ స్థాయిలో రాణించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గీతాదేవి, నీట్, ఐఐటీ అకాడమీ ఇన్‌చార్జ్ పావనీరెడ్డి, అధ్యాపకులు రాఘవేంద్రరావు, షాకీర్, యాకుబ్, గోవిందరాజులు, కేశవులు, రామ్‌రెడ్డి, భరత్ పాల్గొన్నారు.



ఇసుక ట్రాక్టర్ యజమానిపై కేసు



ఇసుక ట్రాక్టర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తున్న దృశ్యం

గండీడ్, ఫిబ్రవరి 13 : ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్ చేసి, యజమానిపై కేసు నమోదైన సంఘటన మండల పరిధిలోని చెన్నాయిపల్లి గ్రామ శివారులో చోటు చేసుకుంది. ఏఎస్ఐ హజమ్ అలీ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. సల్కర్‌పేట్ గ్రామానికి చెందిన ఎం. సురేష్ తన ట్రాక్టర్‌లో అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్నాడు. మంగళవారం ఉదయం 11 గంటలకు ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు వెళ్లి, ట్రాక్టర్‌ను పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దాని యజమానిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా సాయంత్రం మరో ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దానికి అనుమతి ఉందని చెప్పడంతో అనుమతి లేటర్ తీసుకురావాలని పోలీసులు కోరారు. ఈ ట్రాక్టర్‌పై కూడా అనుమతి లేకపోవచ్చునని పలు అనుమానాలు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. జోరుగా ఇసుక అక్రమంగా తరలిపోతుండడంతో తహసీల్దార్ నాగలక్ష్మిని వివరణ కోరగా, తను ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి పనులకు అనుమతి కావాలంటే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి అనుమతి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

గడ్డివాములు దగ్ధం

- రూ.2లక్షల ఆస్తి నష్టం

రాజోలి, ఫిబ్రవరి 13 : మండల పరిధిలోని మాన్‌దొడ్డి గ్రామంలో మంగళవారం రెండు గడ్డివాములు దగ్ధమై దాదాపు రెండు లక్షల రూపాయల ఆస్తినష్టం వాటిల్లినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామానికి చెందిన రైతులు వెంకటనాయుడు, రంగమ్మలకు చెందిన గడ్డివాములకు ప్రమాదవశాత్తు నిప్పంటుకొన్నది. గమనించిన గ్రామస్థులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు మంటలను ఆర్పివేశారు. దీంతో 15 ఎకరాలకు చెందిన గడ్డితో పాటు, ఎద్దుల బండి కాలిపోయింది.



తగలబడుతున్న గడ్డివాములు



క్రికెట్ పోటీల్లో టాస్ వేస్తున్న నిర్వాహకులు

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

గద్వాల అర్బన్, ఫిబ్రవరి 13 : కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న రాజీవ్ గాంధీ ఇన్విటేషన్ టోర్నమెంట్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సీజన్-3 క్రికెట్ పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. రెండవ రోజు మంగళవారం సూపర్ నాకౌట్ పద్ధతిలో పోటీలు నిర్వహించారు. మొదటి మ్యాచ్‌లో పెబ్బేరు ఎలెవన్-నాగర్‌కర్నూల్ ఎలెవన్ జట్ల మధ్య జరిగిన పోటీలో మొదట నాగర్‌కర్నూల్ ఎలెవన్ జట్టు బ్యాటింగ్‌కు దిగింది. నిర్ణీత 15 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 130 పరుగులు చేయగా, పెబ్బేరు ఎలెవన్ జట్టు పది వికెట్ల నష్టానికి 99 పరుగులు చేసింది. 31 పరుగుల తేడాతో నాగర్‌కర్నూల్ ఎలెవన్ జట్టు విజయం సాధించింది. రెండవ మ్యాచ్‌లో అజయ్ ఎలెవన్- మహబూబ్‌నగర్ ఎలెవన్ జట్లు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన మహబూబ్‌నగర్ ఎలెవన్ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 160 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన అజయ్ ఎలెవన్ జట్టు తొమ్మిది వికెట్ల నష్టానికి 159 పరుగులు చేసింది. మహబూబ్‌నగర్ ఎలెవన్ జట్టు ఒక్క పరుగుతో విజయం సాధించింది. మధ్యాహ్నం జరిగిన మూడవ మ్యాచ్‌లో కొల్లాపూర్ - జీసీసీ శ్రీసౌమ్య జట్లు తలపడ్డాయి. కొల్లాపూర్ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 101 పరుగులు చేయగా, జీసీసీ శ్రీసౌమ్య జట్టు వికెట్ నష్టపోకుండా 104 పరుగులు చేసి పది వికెట్ల తేడాతో గెలుపొందింది. సాయంత్రం జరిగిన నాలుగవ మ్యాచ్‌లో వనపర్తి - మంజునాథ ఎలెవన్ జట్లు తలపడ్డాయి. నిర్ణీత 15 ఓవర్లలో మంజునాథ జట్టు ఆరు వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది. వనపర్తి జట్టు మూడు వికెట్ల నష్టంతో 114 పరుగులు చేసి, ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. అనంతరం మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికైన క్రీడాకారులకు కాంగ్రెస్ నాయకుడు నాగేంద్రయాదవ్ నగదు బహుమతులు అందించారు.

మునిసిపల్ కమిషనర్‌ల బదిలీ

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 13 : ఉమ్మడి పాలమూరు జిల్లాలో పలు మునిసిపాలిటీల కమిషనర్‌లు బదిలీ అయ్యారు. వారి స్థానంలో కొత్త అధికారులను నియమించారు. ఎంపీ ఎన్నికల నేపథ్యంలో దీర్ఘకాలికంగా పనిచేస్తున్న అధికారులను వరుసగా బదిలీ చేస్తున్నారు. సోమవారం రాత్రి పలు శాఖల్లో పెద్దఎత్తున బదిలీలు జరిగాయి. ఇందులో భాగంగానే మునిసిపల్ కమిషనర్‌లు కూడా బదిలీ అయ్యారు. మహబూబ్‌నగర్ మునిసిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ రంగారెడ్డి జిల్లా మణికొండకు బదిలీ కాగా, నిజమాబాద్‌లో అసిస్టెంట్ కమిషనర్‌గా పనిచేస్తున్న మహేశ్వర్‌రెడ్డి మహబూబ్‌నగర్ కమిషనర్‌గా నియమితులయ్యారు. నార్సింగి కమిషనర్ బి.సురేందర్‌రెడ్డిని భూత్పూర్ కమిషనర్‌గా నియమించగా ఇక్కడ పనిచేస్తున్న ఎండీ నూరుల్ నజీబ్‌ను అమరచింతకు బదిలీ చేశారు. యాదాద్రి కమిషనర్ ఎస్.భాస్కర్‌రెడ్డిని వనపర్తి మునిసిపల్ కమిషనర్‌గా, పని చేస్తున్న విక్రమసింహారెడ్డిని తాండూర్‌కు బదిలీ చేశారు. అయిజ కమిషనర్ ఎస్.నిత్యానందంను మేడ్చల్ మెప్మాపీడీగా బదిలీ చేయగా, కొల్లాపూర్ కమిషనర్ ఎస్.రాజేశ్‌ను జడ్చర్లకు, దేవరకొండ కమిషనర్ వెంకటయ్యను కొల్లాపూర్‌కు బదిలీచేశారు. కొత్తకోట కమిషనర్ జి.శ్రీనివాస్ ను శంకర్‌పల్లికి, మక్తల్ కమిషనర్ బలరామ్‌నాయక్‌ను కొడంగల్‌కు, కరీంనగర్ అసిస్టెంట్ కమిషనర్ నరేశ్‌బాబును నాగర్‌కర్నూల్ మునిసి పాలిటీకి బదిలీ చేస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.

రామన్న మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

- కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ నాయకుడు ఈటల రాజేందర్

కొల్లాపూర్, ఫిబ్రవరి 13: ఇటీవల హైదరాబాద్‌లో దారుణ హత్యకు గురైన నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మండలం సింగోట గ్రామ వాసి పుట్ట రాము అలియాస్ సింగోటం రామన్న కుటుంబాన్ని మంగళవారం బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ పరామర్శించారు. మంగళవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు ఆ పార్టీ నాయకులతో కలిసి ఈటల రాజేందర్ సింగోటం గ్రామంలో రామన్న కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా మరణానికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రామన్న చిత్ర పటానికి పూల మాలలు వేసి ఈటల రాజేందర్, ఎల్లేని సుధార్‌రావులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గం నుంచి వచ్చిన రామన్న సేవాగుణం కలిగిన వ్యక్తి అని, కొంతమంది దుండగులు అత్యంత దారుణంగా రామన్నను హతమార్చడం తనను తీవ్రంగా బాధించిందన్నారు. రామన్న మరణం వెనక రాజకీయ కోణం ఏదైనా ఉందా లేదా? ఇద్దరి వ్యక్తుల మధ్య గొడవా... అనే విషయంపై పోలీసులు సమగ్రంగా విచారణ జరిపి నిందితులకు వీలైనంత త్వరగా శిక్ష విధించాలని డిమాండ్ చేశారు. ఆయనతోపాటు మాజీ బీసీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారి, బీజేపీ రాష్ట్ర నాయకుడు తమటం శేఖర్‌గౌడ్, బీజేపీ మండల అధ్యక్షుడు తమటం సాయికృష్ణగౌడ్, బీజేపీ జిల్లా నాయకులు సందు రమేష్, రామన్న అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి అథ్లెటిక్స్ రెఫరీగా హైదర్‌పాషా



హైదర్‌పాష

ఎర్రవల్లి, ఫిబ్రవరి 13 : జాతీయ స్థాయి అథ్లెటిక్స్ ఆఫీషియల్ రెఫరీగా ఎర్రవల్లికి చెందిన సయ్యద్ హైదర్‌పాషా ఎంపికైనట్లు అథ్లెటిక్స్ జిల్లా అధ్యక్షుడు బీసన్న తెలిపారు. ఈ నెల 14 నుంచి 19 వరకు గుజరాత్‌ల రాష్ట్రంలోని అహ్మదాబాద్‌లో నిర్వహించనున్న క్రీడాపోటీలకు ఆయన రెఫరీగా వ్యవహరించనున్నారు. ఎర్రవల్లి బెటాలియన్‌లోని సాయుధ చైతన్య పాఠశాలలో పీఈటీగా పని చేస్తున్న సయ్యద్‌పాషా, ఇటీవల జరిగిన జాతీయ స్థాయి అథ్లెటిక్స్ అఫీషియల్ రెఫరీ పరీక్షల్లో 59వ ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా అయనను అసోసియేషన్ కార్యదర్శి సతీష్, జితేందర్, డీవైఎస్‌వో ఆనంద్, పీఈటీల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య, ప్రిన్సిపాల్ పాషావలి అభినందించారు.

రాష్ట్ర సైన్స్‌ఫేర్‌కు ఆరు ప్రదర్శనలు ఎంపిక

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 13: రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ సైన్స్‌పేర్ పోటీలకు నాగర్‌కర్నూల్ జిల్లా నుంచి ఆరు ప్రదర్శనలు ఎంపికైనట్లు జిల్లా విద్యాధికారి గోవిందరాజులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన విద్యార్థుల్లో జడ్పీహెచ్ఎస్ తూడికుర్తి విద్యార్థినీ అనిత, జడ్పీహెచ్ఎస్ ఐతోల్ విదార్థిని సంధ్య, జడ్పీహెచ్ఎస్ నాగర్‌కర్నూల్ విద్యార్థిని మీన, అచ్చంపేట జడ్పీహెచ్ఎస్ విద్యార్థినీ అంజలి, జడ్పీహెచ్ఎస్ సిర్సవాడ విద్యార్థినీ హరియాక్ష ఉన్నారు. ఎంపికైన విద్యార్థులను జిల్లా విద్యాధికారి గోవిందరాజులుతో పాటు జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి అభినందించారు.



పల్లీ రైతులను ముంచుతున్న వ్యాపారులు

- తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు
- జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్‌లో ఆందోళన



జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ముందు బైఠాయించిన రైతుసంఘం నాయకులు, రైతులు

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 13: జిల్లాలోని వ్యవసాయ మార్కెట్లలో వేరుశనగ పంటకు మద్దతు ధర కల్పించకుండా రైతులను వ్యాపారులు నట్టేట ముంచుతున్నారని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు ఆరోపించారు. మంగళవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌లో వేరుశనగ పంటకు మద్దతు ధర కల్పించాలని మార్కెట్ కార్యాలయం ముందు బైటాయించి రైతులు ఆందోళన నిర్వహించారు. దాదాపు రెండు గంటల పాటు కొనుగోలు నిలిపి వేసి వేరుశనగ పంటకు మద్దతు ధర కోసం వ్యాపారులతో వాగ్వాదం చేశారు. స్థానిక సీఐ కనకయ్య ఆధ్వర్యంలో పోలీసులు అక్కడకు చేరుకుని మార్కెట్ అధికారులు, రైతులు, వ్యాపారులతో మాట్లాడి మద్దతు ధర ఇచ్చి సమస్య సద్దుమణిగింపజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ మార్కెట్‌లో వ్యాపారులంతా కుమ్మక్కై ధరలను తక్కువ కోట్ చేశారని దుయ్యబట్టారు. వ్యాపారులతో రైతులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఆయిల్ ఫెడ్ ద్వారా వేరుశనగ కొనుగోలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వెంకటేష్, బాలరాజు, నరేందర్‌రెడ్డి, రైతులు జంగయ్య, కిష్టయ్య, కురువమ్మ, శాంతయ్య, లింగమ్మ, కేశవులు, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

అవుట్‌సోర్సింగ్ సిబ్బంది వేతనాలు చెల్లించండి



కలెక్టరేట్ పరిపాలనాధికారికి వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 13: సమీకృత కలెక్టరేట్ సముదాయంలో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ శానిటేషన్ సిబ్బంది పెండింగ్ వేతనాలను చెల్లించాలని కోరుతూ మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ పరిపాలనాధికారి చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రామయ్య మాట్లాడుతూ నూతన కలెక్టరేట్‌లో పని చేస్తున్న శానిటేషన్ కార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు అందడం లేదని పేర్కొన్నారు. చాలీచాలని వేతనాలతో కేవలం 14 సిబ్బంది పనిభారంతో భవనం మొత్తం శుభ్రం చేస్తున్నారన్నారు. పెండింగ్ వేతనాలను చెల్లించడంతో పాటు సీఎస్ఐ, పీఎఫ్‌తో ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అవుట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికులు అలివేలమ్మ, జరీనా, గౌసియా, భాగ్యమ్మ, సుజాత, కృష్ణవేణి, ఎల్లమ్మ, మంజుల, వెంకటమ్మ, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

మండలాభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తాం

తాడూరు, ఫిబ్రవరి 13 : ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తాడూరు మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పర్చుకుంటామని జడ్పీటీసీ సభ్యురాలు రోహిణి అన్నారు. మంగళవారం మండలంలోని మేడిపూర్ గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ద్వారా మంజూరైన 15లక్షల రూపాయల నిధులతో నూతనంగా సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్‌రెడ్డిల ఆధ్వర్యంలో మండలానికి అత్యధిక నిధులు కేటాయించుకుని అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు అడుగులు వేస్తున్నామన్నారు. మాజీ వైస్ ఎంపీపీ మల్లేష్, గ్రామస్థులు జంగిరెడ్డి, ప్రత్యేక అధికారి ఏవో సాయిరమేష్, పీఆర్‌ఏఈ ఉపేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గోవర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధుల నుంచి సీసీ రోడ్లు మంజూరు

చారకొండ, ఫిబ్రవరి 13: జాతీయ గ్రామీణ ఉపాధి పథకం నిధుల నుంచి కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మండలంలోని జూపల్లి, చంద్రాయన్‌పల్లి, గోకారం, శేరిఅప్పారెడ్డిపల్లి, జేపల్లి, ఎర్రవల్లితండాలకు సీసీ రోడ్ల పనులకు రూ. కోటీ ఐదు లక్షలు మంజూరు అయినట్లు డీసీసీ ఉపాధ్యక్షుడు జూపల్లి వెంకటయ్యయాదవ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని అన్నారు. అంతర్గత రహదారులు సీసీ రోడ్లతో కళకళలాడనున్నాయని అన్నారు. నిధులు కేటాయించిన ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

'ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారానికి కృషి'

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 13 : కొల్లాపూర్ తాలూకాలోని ప్రైవేట్ పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ప్రైవేట్ పాఠశాలల నియోజకవర్గ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, గౌరవ అధ్యక్షుడు కారంచేడు రామాంజన అన్నారు. మంగళవారం కొల్లాపూర్ తాలూకాలోని ప్రైవేట్ పాఠశాలలను పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కల్వకోల్ గాయత్రి స్కూల్‌లో వారిని ఆ పాఠశాల కరస్పాండెంట్ శేఖర్ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొల్లాపూర్ తాలూకాలోని పాఠశాలలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. త్వరలో ప్రైవేట్ పాఠశాలల్లో సామాజిక కార్యక్రమాలు చేపడుతామన్నారు.

ఐటీడీఏ పీవోకు సన్మానం

కొల్లాపూర్, ఫిబ్రవరి 13 : ఐటీడీఏ మన్ననూర్ ప్రాజెక్టు అధికారిగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా అటవీశాఖ అధికారి రోహిత్‌గోపిడీని కొల్లాపూర్ మండలానికి చెందిన వీటీడీఏ అధ్యక్షులు నిమ్మల శివ, బర్మల మల్లేష్‌లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఐటీడీఏ పీవోగా బాధ్యతలు చేపట్టిన రోహిత్‌గోపిడిని శాలువా, పూల మాలలతో సన్మానించి ఆదివాసి చెంచు జాతి అభివృద్ధికి దూరంగా ఉన్నారని, చెంచు జాతిని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకెళ్లాలని వారు కోరారు. చెంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పీవో హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు.

అంగన్‌వాడీలో టీచర్లు, ఆయా పోస్టులను భర్తీ చేయాలి

బల్మూరు, ఫిబ్రవరి 13 : అంగన్‌వాడీలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు, ఆయా పోస్టులను వెంటనే భర్తీ చేయాలని గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్‌నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బల్మూరు సమగ్ర శిశు అభివృద్ధి సేవా పథకంలో నడుస్తున్న అంగన్‌వాడీ ప్రాజెక్టులో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్, ఆయా పోస్టులను భర్తీ చేయాలని ఆయన కోరారు. మండల కేంద్రంలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యాలయాన్ని సొంత భవనం నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. సొంత భవనం లేక వివిధ మండలాల నుంచి వచ్చే అంగన్‌వాడీ టీచర్లు సమావేశాలకు ఇబ్బందికరంగా మారిందని, మహిళా టీచర్లకు సదుపాయం సక్రమంగా లేదని జిల్లా ఉన్నతాధికారులు చొరవ చూపి సొంత భవనాన్ని నిర్మించే విధంగా కృషి చేయాలని శంకర్‌నాయక్ కోరారు.

మాజీ సర్పంచ్‌ను సన్మానించిన పాపగల్ గ్రామస్థులు


పాపగల్(తాడూరు), ఫిబ్రవరి 13 : మండలంలోని పాపగల్ గ్రామంలో మంగళవారం మాజీ సర్పంచ్ సువర్ణ, బచ్చిరెడ్డి దంపతులను గ్రామస్థులు సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా గ్రామాభివృద్ధి కోసం అహర్నిశలు పని చేసినందుకుగాను ప్రత్యేక అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాన్ని సుందరీకరణంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఈ నెల 1వ తేదీతో వారి పదవీకాలం పూర్తికావడంతో గ్రామస్థులందరూ సర్పంచ్ దంపతులను శాలువాతో సత్కరించి పూల మాలలు వేసి సన్మానించారు. సత్కరించిన వారిలో జలీల్, భీంరెడ్డి, రవీందర్‌రెడ్డి, గోవర్ధన్ ఉన్నారు.

ఇసుక అక్రమ రవాణాను సమర్థవంతంగా అరికట్టండి

- కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టడంలో పోలీస్, రెవెన్యూ, మైనింగ్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సమర్థవంతంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలోని కలెక్టర్ సమావేశ భవనంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు కావాల్సిన ఇసుక రీచ్‌లు అందుబాటులో ఉన్నాయని, కొత్త రీచ్‌లను ప్రజల అవసరాల రీత్యా అందుబాటులోకి తీసుకురావాలని, ప్రజలకు ఇసుక కొరత లేకుండా చూడాలని ఆయాశాఖల అధికారులను ఆదేశించారు. అక్రమంగా ఇసుకను తరలించుకుపోయే వాహనాలను గుర్తించి పోలీసులకు, రెవెన్యూ అధికారులకు సమాచారమందించాలని ప్రజలను కలెక్టర్ కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన ఇసుక పాలసీని సమర్థవంతంగా అమలు చేయాలని, క్షేత్రస్థాయిలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని కోరారు. మైన్స్ శాఖ అధికారుల నుంచి ఇప్పటి వరకు జిల్లాలో గల రీచ్‌ల నుంచి తీసిన ఇసుక, మిగతా బ్యాలెన్స్, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇసుక తరలించే వాహనాలను నిర్దిష్ట సమయాల్లోనే అనుమతించాలని పోలీస్ శాఖకు స్పష్టం చేశారు. ఇసుక తరలించే వాహనాలల్లో రసీదులను క్షుణ్ణంగా పరిశీలించాలని ఓవర్‌లోడ్‌తో వెళ్లే టిప్పర్లను గుర్తించి చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ సీతారామారావు, మైన్స్ ఏడీ సాంబశివరావు, డీఎస్పీలు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఈదమ్మ బోనాలు



అమ్మవారికి వడి బియ్యం, చీరసారె కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

కొల్లాపూర్, ఫిబ్రవరి 13: కోరిన కోరికలు తీర్చే మహిమ గల ఆదిశక్తి, పరాశక్తి ఈదమ్మ తల్లి బోనాలను మంగళవారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. గంగపుత్ర సంఘం, మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఆధ్వర్యంలో అమ్మవారికి వడిబియ్యం, చీర సారె కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈదమ్మ బోనాల సందర్భంగా పట్టణంలో ఉన్న కొల్లాపూర్ పరిదెలకు చెందిన మహిళలు, రైతులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వచ్చే మంగళవారం ఈదమ్మ సిడే మహోత్సవం నిర్వహించనున్నట్లు రైతు సంఘం అధ్యక్షుడు బరిగెల సత్యనారాయణయాదవ్ తెలిపారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం నెలకొనకుండా అన్ని ఏర్పాట్లు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. అమ్మవారి చీర సారె మహోత్సవ కార్యక్రమానికి కొల్లాపూర్ మునిసిపల్ కౌన్సిలర్ మేకల రమ్య , ఇతర మునిసిపల్ కౌన్సిలర్లు, మహిళలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

45 మంది దంపతులతో సామూహిక చండీ హోమం



సామూహిక చండీహోమం నిర్వహిస్తున్న దంపతులు

కందనూలు, ఫిబ్రవరి 13 : శ్రీజ్ఞాన సరస్వతి దేవాలయ 13వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు మంగళవారం శ్రీజ్ఞాన సరస్వతి దేవాలయం ఆవరణలో సామూహిక చండీహోమాలను వేదపండితులు పట్నం సురేష్‌శర్మ అర్చకత్వంలో శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకుడు పి.నవీన్‌కుమార్ తెలిపారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రానికి చెందిన వేద పండితులు పట్నం సురేష్‌శర్మ అర్చక బృందం వారిచే శాస్త్రోక్తంగా మహాచండీ యాగాన్ని 45మంది దంపతులతో విశేషంగా నిర్వహించారు. జ్ఞాన సరస్వతి నత్య అన్నదాన సత్రం వారు ఏర్పాటు చేసిన సామూహిక అన్నప్రసాదాన్ని భక్తులు 450మందికి పైగా స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ ఆకారపు విశ్వనాథం, ఎలిమే ఈశ్వరయ్య, దొడ్లనారాయణరెడ్డి, ఇందుమతి, ఈశ్వర్‌రెడ్డి, శివశంకర్, పాండురంగయ్య, వరలక్ష్మీ, ప్రభావతి, చంద్రకళ, భూపాల్‌రెడ్డి, కన్నమ్మ, మాధవి, రాధా, భార్గవి, జ్యోతి, గిరి, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

● నేడు వసంత పంచమి వేడుకలు

వసంత పంచమి పురస్కరించుకుని శ్రీజ్ఞాన సరస్వతి దేవాలయంలో తెల్లవారుజామున 6గంటలకు అమ్మవారికి అభిషేకం, అనంతరం గోపూజ, సామూహిక కుంకుమార్చన, విశేషంగా చిన్నారులకు అక్షరాభ్యాసాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు దేవాలయ చైర్మన్ ఆకారపు విశ్వనాథం తెలిపారు. అదేవిధంగా అమ్మవారికి భక్తులచే వడిబియ్యం, సాయంత్రం 6గంటలకు దేవాలయం నుంచి కొల్లాపూర్ చౌరస్తా వరకు సరస్వతి అమ్మవారి ఉత్సవ విగ్రహపల్లకి సేవ, భజనలు భక్తిశ్రద్ధలతో కోలాటాలు, పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వసంత పంచమి రోజు సరస్వతి మాతను విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు, చిన్నారులు తప్పనిసరిగా దర్శించుకుని అమ్మవారి కృపాకటాక్షాలు పొందాలని ఆయన కోరారు.

దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యేసయ్య

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 13: కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న దేశ వ్యాప్తంగా నిర్వహించ తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మె, గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యేసయ్య పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లతో కార్మికుల శ్రమ దోపిడికి గురవుతోందని ఆరోపించారు. మోదీ పాలనలో నిత్యవసర సరకుల ధరలు విపరీతంగా పెరగడంతో కార్మికులు, కర్షకులతో పాటు సామాన్య ప్రజానీకం ఆర్థిక పరిస్థితులపై తీవ్ర ప్రభావం చూపాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 16న నిర్వహించ తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెకు కార్మికులు, రైతులు, ప్రజలు మద్దతు తెలిపి విజయవంతం చేయాలని ఆయన కోరారు. తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పి.కృష్ణాజీ, వ్యాకా.స నాయకులు రవీందర్, శ్రీనివాసులు, బాలపీరు పాల్గొన్నారు.

● ఊర్కొండ: దేశవ్యాప్త కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు కోరారు. మంగళవారం మండల కేంద్రంలో దేశవ్యాప్త సమ్మె వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి 10 సంవత్సరాలు అయినప్పటికి రైతాంగ కార్మిక ప్రజల సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. గ్రామపంచాయతీ కార్మిక సంఘం మండల నాయకుడు చంద్రయ్య, నాయకులు జంగయ్య పద్మమ్మ, శంకరమ్మ, నారాయణ, చంద్రయ్య, ఆశ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు ప్రభావతి, మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ నాయకురాలు కృష్ణమ్మ, మల్లేశ్వరి, ఉపాధి కూలీలు జంగమ్మ, రాములమ్మ పాల్గొన్నారు.

● తాడూరు: దేశవ్యాప్తంగా జరిగే గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న పిలుపునిచ్చారు. తాడూరు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో మంగళవారం సమ్మె వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అంతటి కాశన్న మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను తెలియజేస్తూ ప్రజలందరూ గ్రామీణ బంద్‌కు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. రాజు, జంగయ్య, బాలయ్య, కుర్మయ్య, నరసమ్మ, ఎల్లమ్మ, కేశమ్మ తదితరులు పాల్గొన్నారు.

● వంగూరు: కేంద్ర ప్రభుత్వం కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న జరిపే గ్రామీణ భారత్ బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు శివరాములు అన్నారు. మంగళవారం వంగూరులో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని, కల్తీ విత్తనాలు, పురుగు మందులపై కఠినంగా వ్యవహరించాలని, ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన రైతులకు ఉపయోగపడె విధంగా చేయాలని డిమాండ్ చేస్తూ భారత్ బంద్ నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

నల్గొండ సభకు బయలుదేరిన బీఆర్ఎస్ శ్రేణులు



జెండా ఊపి ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 13 : కృష్ణానది జలాల్లో తెలంగాణ హక్కుల పరిరక్షణ కోసం మాజీ సీఎం కేసీఆర్ మంగళవారం నల్గొండలో నిర్వహించిన బహిరంగ సభకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తరలివెళ్లారు. ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తిమ్మాజిపేట మండల కేంద్రంలోని ఈడెన్‌గార్డెన్‌కు చేరుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి వాహనాల ముందు జెండా ఊపి ప్రారంభించారు. సమన్వయంతో ముందుకెళ్లాలని వేగం వద్దని సభ స్థలానికి చేరుకోవడమే ముఖ్యమని కార్యకర్తలకు ఆయన సూచించారు. మండల పార్టీ అధ్యక్షుడు జోగు ప్రదీప్, ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్‌గౌడ్, సింగిల్ విండో మార్కెట్ డైరెక్టర్ శ్రీరామ్, పార్టీ నాయకులు అయుబ్‌ఖాన్, వెంకటేశ్, నర్సిరెడ్డి, వెంకటస్వామి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● చారకొండ: నల్గొండలో నిర్వహించే బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎదిరే రవీందర్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణానదిపై ప్రాజెక్టుల పెత్తనాన్ని కేంద్ర ప్రభుత్వం చేతుల్లో పెట్టిందని తెలంగాణ ప్రాంతం మళ్లీ ఎడారిగా చేసే కుట్రలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెర లేపిందని అన్నారు. మన నీళ్లు, మన హక్కుల కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని పేర్కొన్నారు. నల్గొండకు బయలు దేరిన వారిలో ఎదిరే శేఖర్, ఎదిరే పర్వతాలు ఎదిరే పర్వతాలు, దొడ్డి రవి, ఎదిరే నర్సింగ్, సుధాకర్, నాయిని శ్రీను, రాములు, టిల్లు, గంగరాజు, వినోద్, యాదగిరి, సాయికుమార్, మహేందర్ తదితరులున్నారు.

● కోడేరు : నల్గొండలో జరిగిన కృష్ణా జలాల తెలంగాణ వాటా పరిరక్షణ సభకు మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని బీఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లారు. మంగళవారం ఉదమయే బీఆర్ఎస్ కార్యకర్తలు, టాటాసుమో, కార్లపై బయల్దేరి వెళ్లారు. మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సూర్యరాజశేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి రాజావర్ధన్‌రెడ్డి, సహాయ కార్యదర్శి చెన్నయ్య ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు శ్రీశైలం, భాస్కర్‌రెడ్డి, శంకర్, భాస్కర్, వెంకటేశ్, రాజు, స్వామి, వెంకటస్వామి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● తాడూరు: ఎన్నికల అనంతరం ఓటమిపాలైన బీఆర్ఎస్ పార్టీ మంగళవారం నల్గొండ జిల్లా కేంద్రంలో బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తోపాటు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు హాజరవుతుండడంతో మండలంలోని గ్రామాల నుంచి ఆర్టీసీ బస్సుల్లో నల్గొండకు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు బయల్దేరి వెళ్లారు. సభకు వెళ్లిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు యార రమేష్, శేఖర్‌గౌడ్, మధుసూదన్‌రెడ్డి, బాలవెంకటయ్య, వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు, శేఖర్, శంకర్‌గౌడ్, నరేష్ తదితరులు ఉన్నారు.

● కల్వకుర్తి: నల్గొండలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభకు కల్వకుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ శ్రేణులు భారీ ఎత్తున తరలివెళ్లారు. కల్వకుర్తి పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల నుంచి నాయకులు ప్రత్యేక వాహనాల్లో బయల్దేరి వెళ్లారు. మునిసిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, నాయకులు సింగం విజయ్‌గౌడ్, ఎముక జంగయ్య, ఈశ్వరయ్య, శ్రీనివాసరావు, కృష్ణయ్య, గోపి, రామకృష్ణ, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

● ఉప్పునుంతల: బీఆర్ఎస్ బహిరంగ సభకు ఉప్పునుంతల మండల పార్టీ ఆధ్వర్యంలో గ్రామాల నుంచి ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో తరలి వెళ్లారు. రవీంద్రారావు, బాలునాయక్, కృష్ణయ్య మల్లేష్ తదితరులు ఉన్నారు.

మునిసిపల్ కమిషనర్‌కు సన్మానం



బదిలీపై వెళ్తున్న మునిసిపల్ కమిషనర్ సొంటె రాజయ్యను సన్మానిస్తున్న మునిసిపల్ ఉద్యోగి

కొల్లాపూర్, ఫిబ్రవరి 13 : కొల్లాపూర్ మునిసిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న సొంటె రాజయ్య బదిలీపై జడ్చర్లకు వెళ్లారు. దీంతో బదిలీపై వెళ్తున్న కమిషనర్ సొంటె రాజయ్యకు మునిసిపల్ సిబ్బంది మంగళవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. మునిసిపల్ కమిషనర్ సొంటె రాజయ్య ఉద్యోగుల శ్రేయస్సు కోసం పని చేశారని నీతి నిజాయతీతో విధులు నిర్వహించారని సిబ్బంది పేర్కొన్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ సొంటె రాజయ్య మాట్లాడుతూ కొల్లాపూర్ మునిసిపల్ పాలక మండలి ప్రోత్సాహంతో మునిసిపల్ సిబ్బంది సహకారంతో కొల్లాపూర్ మునిసిపాలిటీ పరిధిలో ఉన్న 20వార్డుల అభివృద్ధికి తనవంతు శ్రమించానన్నారు. మునిసిపల్ ప్రజల, ప్రజాప్రతినిధుల, సిబ్బంది ప్రేమాభిమానాలు చూరగొనడం తనకెంతో సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. కొల్లాపూర్ మునిసిపల్ కమిషనర్‌గా నల్గొండ జిల్లా దేవరకొండ మునిసిపల్ కమిషనర్ వెంకటయ్య బదిలీపై అక్కడి నుంచి కొల్లాపూర్ మునిసిపల్ కమిషనర్‌గా రానున్నారు. గతంలో కొల్లాపూర్‌లో మునిసిపల్ కమిషనర్‌గా వెంకటయ్య విధులు నిర్వహించి ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లారు. తిరిగి రెండవసారి కొల్లాపూర్‌కు మునిసిపల్ కమిషనర్‌గా రానున్నారు.

ఆర్డీవో గోపిరామ్ బదిలీ

అచ్చంపేటటౌన్: అచ్చంపేట ఆర్డీవోగా విధులు నిర్వహిస్తున్న గోపిరామ్ బదిలీ అయ్యారు. అచ్చంపేట ఆర్డీవోగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గద్వాల్‌లో విధులు నిర్వహిస్తున్న సుబ్రమణ్యం బాధ్యతలు తీసుకోనున్నారు. అచ్చంపేట ఆర్డీవోగా విధులు నిర్వహిస్తున్న గోపిరామ్ హైదరాబాద్ ప్రభుత్వ కార్యాలయానికి బదిలీ అయ్యారు. అచ్చంపేట ఆర్డీవోగా బదిలీపై వచ్చిన సుబ్రమణ్యం బుధవారం బాధ్యతలు తీసుకోనున్నారు.

ఘనంగా సరోజినీనాయుడు జయంతి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న క్లాస్‌మేట్ క్లబ్ సభ్యులు

నాగర్‌కర్నూల్ టౌన్, ఫిబ్రవరి 13: భారత కోకిల(నైటింగేల్ ఆఫ్ ఇండియా)గా పేరు గాంచిన స్వాతంత్ర్య సమరయోధురాలు, కవయిత్రి సరోజినీనాయుడు జయంతిని మంగళవారం క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సరోజినీనాయుడు చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం విద్యార్థులు ఆంగ్ల పదజాలం, డ్రామా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంగ్లీష్ ఫోరం అధ్యక్షుడు కంచర్ల శివప్రసాద్ మాట్లాడుతూ సరోజినినాయుడు చూపిన మార్గంలో విద్యార్థులు నడిచి జీవితంలో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. ఆంగ్ల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మయ్య, క్లాస్‌మేట్ క్లబ్ సభ్యులు కంచర్ల శ్యాంసుందర్ పాల్గొన్నారు.

సరోజినీ నాయుడును ఆదర్శంగా తీసుకోవాలి

కల్వకుర్తి, ఫిబ్రవరి 13 : సరోజినీ నాయుడును ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని క్లాస్‌మేట్ క్లబ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలిమిచెర్ల రమేష్ అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సరోజినీనాయుడు జయంతి మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థినులకు బహుమతులను ప్రదానం చేశారు. హెచ్ఎం నిర్మల, క్లబ్ అధ్యక్షుడు రాఘవేందర్, నాయకులు చిగుళ్లపల్లి శ్రీధర్, హరీష్ పాల్గొన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



ఉపాధ్యాయులతో విద్యార్థులు

లింగాల, ఫిబ్రవరి 13: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యాశాఖ మంత్రిగా అఖిల్‌రాజు, కలెక్టర్‌గా మణిశరన్, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌గా జశ్వంత్, ఆర్డీడీగా కవిత, డీఈవోగా నవ్య, డిప్యూటీ డీఈవోగా హారిక, ఎంఈవోగా ఎండీ కబీర్, ప్రధానోపాధ్యాయుడిగా నరసింహస్వామి వ్యవహరించగా మరో 56మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఉపాధ్యాయులు తరగతి గదుల యందు బోధనోపకార సహకారంతో పాఠ్యాంశాలను బోధించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా హాజరైన ఎస్ఎంసీ చైర్మన్ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయని అన్నారు. బోధనలో ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులను ప్రదానం చేశారు. హెచ్ఎం శేఖర్, ఉపాధ్యాయులు, విద్యార్థుల విద్యార్థులు. తల్లిదండ్రులు పాల్గొన్నారు.

● ఊర్కొండ: మండల పరిధిలోని ఊర్కొండపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. 35 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వర్తించారు. ప్రధానోపాధ్యాయులుగా నేహ తబస్సుం, డీఈవోగా మాసూం బాబా వ్యవహరించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్వి.శ్రావణ్‌కుమార్, ఉపాధ్యాయులు హబీబామునిసాబేగం, శివకుమార్, చెన్నయ్య, పత్య శ్రీనివాసరావు, యాదయ్యగౌడ్, జగ్గా భరత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



నివాళులర్పిస్తున్న బ్బంగి ఆనంద్‌కుమార్

కల్వకుర్తి, ఫిబ్రవరి 13 : కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన చెదురుమల్లి వెంకటయ్య గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ మార్చాలకు వెళ్లి అతని వెంకటయ్య మృతదేహంపై పూల మాలలు వేసి నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మాజీ సర్పంచ్ జిల్లెల రాములు, నాయకులు నిజామోద్దీన్, శ్రీధర్‌రెడ్డి, జంగయ్యగౌడ్, దున్న భాస్కర్, దున్న సురేష్, నవీన్, పరుశరాములు పాల్గొన్నారు.

● మన్ననూర్: అమ్రాబాద్ మండలం మన్ననూరు గిరిజన తండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త రామావత్ లాల్‌సింగ్ అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. అంత్యక్రియల ఖర్చు నిమిత్తం రూ.10వేలు నగదును అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు దాసరి శ్రీనివాసులు, బాలమ్మ, కోఆప్షన్ సభ్యుడు రహీం, కాంగ్రెస్ నాయకులు జూలూరి సత్యనారాయణ, రమణగౌడ్, శివాజీ, రాజారాం, హతీరాం, రమేష్, తుల్యా, రమేష్, చరణ్, వెంకటయ్య, శ్రీను పాల్గొన్నారు.

నాసరయ్య గంధోత్సవం వద్ద పూజలు

మన్ననూర్, ఫిబ్రవరి 13: అమ్రాబాద్ మండలం మన్ననూరు అంబేడ్కర్ కాలనీలో నాసరయ్య గంధోత్సవాల్లో జడ్పీటీసీ సభ్యురాలు డాక్టర్ అనూరాధ మంగళవారం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవాలలో భాగంగా మంగళవారం నాసర్ స్వామి దర్గాకు గురువైన ఇప్పలపల్లి బసిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం భజనలు, కోలాటాలు, నృత్యాలు వంటి సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా గంధం కమిటీ సభ్యులు డాక్టర్ అనూరాధను ఘనంగా సన్మానించారు. ఎంపీటీసీ దాసరి శ్రీనివాసులు, కోఆప్షన్ సభ్యుడు రహీం, వైస్ ఎంపీపీ ప్రణీత, మాజీ వైస్ ఎంపీపీ సంభ శోభ, కాంగ్రెస్ నాయకులు సంభు వెంకట్‌రమణ, జూలూరి సత్యనారాయణ, శివాజీ, సుజాత, చిట్టెమ్మ, మధు, వెంకటయ్య పాల్గొన్నారు.

చిన్నారులకు విటమిన్-ఎ ద్రావణం తాగించిన వైద్య సిబ్బంది

పెద్దకొత్తపల్లి, ఫిబ్రవరి 13 : మండల పరిధిలోని పెద్దకార్పాముల అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు వైద్య సిబ్బంది విటమిన్-ఎ ద్రావణం తాగించారు. విటమిన్-ఎ క్యాంపెయిన్‌లో భాగంగా పెద్దకార్పాములలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారులకు ద్రావణం తాగించారు. హెల్త్ ఆఫీసర్ జి.శ్రీనివాస్, సూపర్‌వైజర్ బాలాజీసింగ్, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

'ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి'

పెంట్లవెల్లి, ఫిబ్రవరి 13 : ఉపాధి హామీ కూలీలకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఈశ్వర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల పరిధిలోని గోప్లాపూర్ గ్రామంలో ఉపాధి పని చేస్తున్న కూలీల దగ్గరికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు వారాలుగా పెండింగ్‌లో ఉన్న డబ్బులు చెల్లించాలని వారు పేర్కొన్నారు. అదేవిధంగా కూలీలకు టెంట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని వారన్నారు. ఉపాధి కూలీలు కిష్టయ్య, గంగన్న, లక్ష్మీ, రాజు, ఎల్లయ్య, శశికళ పాల్గొన్నారు.

సీఐ నాగార్జునకు సన్మానం



సీఐ నాగార్జునను సన్మానిస్తున్న నాయకులు

కల్వకుర్తి, ఫిబ్రవరి 13 : కల్వకుర్తి సీఐ నాగార్జునను, ఊర్కొండ ఎస్ఐ వీరబాబును మంగళవారం మాలమహానాడు నాయకులు సన్మానించారు. సన్మానించిన వారిలో మాల మహానాడు నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షుడు రావుల శ్రీనివాసులు, నాయకులు భగవంతు, వెంకటేశ్, అజయ్‌కుమార్, శేఖర్, ఆంజనేయులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

కోడేరు: పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన కురుమూర్తిని కాంగ్రెస్ నాయకులు మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో శాలువాతో సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మిద్దె శాంతయ్య, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వీరపాగ కిరణ్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి.వెంకట్‌రెడ్డి, ఇట్టె గోపాల్‌రెడ్డి, బాడుగదిన్నె బాలపీరు, ఎర్ర లక్ష్మయ్య, దేవేందర్, పరుశరాముడు, సాకలి బిచ్చయ్య, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే కఠిన చర్యలు

బల్మూరు: శాంతిభద్రతలకు విఘాతం కల్పిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ బాలరాజు అన్నారు. జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవల్లి నుంచి వచ్చిన బాలరాజు ఎస్ఐగా విధుల్లో చేరారు. ఇక్కడ పని చేసిన ఎస్ఐ శేఖర్‌రెడ్డి వనపర్తి జిల్లా మదనాపురం పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు.

ఆంగ్ల పదజాల పోటీల్లో విద్యార్థి ప్రతిభ

తెలకపల్లి, ఫిబ్రవరి 13 : సరోజినీదేవి జయంతి సందర్భంగా నాగర్‌కర్నూల్ గవర్నమెంట్ హై స్కూల్లో ఏర్పాటు చేసిన ఆంగ్ల పదజాల పోటీల్లో తెలకపల్లి మండల పరిధిలోని గౌరెడ్డిపల్లి పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున్ తెలిపారు. మంగళవారం గౌరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఎం.అంజలి ప్రథమ స్థానంలో నిలిచిన సందర్భంగా విద్యార్థినీకి ప్రశంసాపత్రాన్ని అందించి బహుమతి ప్రదానం చేశారు. గైడ్ టీచర్ శివప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినీ అంజలిని అభినందించారు.

'తూకంలో మోసం చేస్తే కేసులు చేస్తాం'

పెంట్లవెల్లి, ఫిబ్రవరి 13 : అమాయక ప్రజలను చూసుకుని తూకాల్లో, కొలతల్లో మోసం చేస్తే కేసులు నమోదు చేస్తామని జిల్లా తూనికల కొలతల అధికారి వి.అశోక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బంగారు దుకాణంతో పాటు చికెన్ షాపుల్లో, ఇతర ప్రదేశాల్లో తూనికల, కొలతల అధికారులు తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా తూకం తక్కువగా చేసిన వారిపై, అదేవిధంగా ముద్ర వేయని కాంటాలను వాడుతున్న వారిపై కేసులు నమోదు చేశారు. ఎమ్మార్పీ రేట్ల కంటే ఎక్కువ రేట్లకు అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు.

పెంట్లవెల్లి మండల కేంద్రంలో ఆరుగురిపై కేసులు నమోదు చేశామని వారన్నారు. తూనికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.